# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయిస్

బి.ఎస్.ఎన్.ఎల్. (రిజిష్టర్ నెం. 4906)

హైదరాబాద్ టెలికాం జిల్లా బ్రాంచ్ - హైదరాబాద్, తెలంగాణ.

సర్క్యులర్ నెం. 1/2024 తేది. 22-01-2024

## గణతంత్రదినోత్సవ శుభాకాంక్షలతో

డియర్ కామ్రేడ్స్,

విజ్ఞప్తి - హెచ్చరిక, ఈ మధ్యలో కొందరు పనిగట్టుకొని ఎన్.ఎఫ్.టి.ఇ.ని ఆదారంగా చేసుకొని, వాట్సాప్‌లలో చిలుకలు పలుకులు వ్రాస్తున్నారు. చాలా బాధగా యున్నది. ఎన్.ఎఫ్.టి.ఇ. పేరుమీద ఎవరైనా వాట్సాప్‌లు ప్రారంభించి అనాలోచితమైన చర్చలు చేస్తున్నారు. వారందరికి ఒక విజ్ఞప్తి మరియు హెచ్చరిక మీరు ఏలా అన్వయించుకున్నా నేను పట్టించుకోను, కానీ చూస్తూ, వింటూ ఊరుకోను. సర్కిల్ యూనియన్ సలహా మేరకు కా॥ జి.కె. హన్మంతరావు ఎ.సి.ఎస్. గారు జిల్లా కార్యదర్శులు, సర్కిల్ ఆఫీసు బేరర్ల వాట్సాప్‌ని నడిపిస్తున్నారు. దానిలో ముఖ్యమైనవి అయితేనే వ్రాయమంటాను. కొందరు ఎన్.ఎఫ్.టి.ఇ. పేరు మీద వారికి తోచిన విధంగా తప్పుడు సంకేతాలు పంపుచున్నారు. వారికి విజ్ఞప్తి , మరియు హెచ్చరిక, సర్కిల్ యూనియన్‌కు తెలియకుండా ఎన్.ఎఫ్.టి.ఇ. పేరు మీద వాట్సాప్‌లు దయచేసి మూసివేయండి. వాట్సాప్‌కు మీరే రాజులు అది నేను కాదనను కానీ ఎన్.ఎఫ్.టి.ఇ.ని దానికి జోడించకండి. ఇలాగే మితి మీరి వ్రాస్తున్న వారిని క్షమించే ప్రశ్నేలేదు. అవసరమనుకుంటే వారిని యూనియన్‌ల నుండి బయటికిపంపడానికి నేను వెనుకాడను. ఇదంతయు ప్రధాన కార్యదర్శితో మాట్లాడిన తర్వాత నిర్ణయము తీసుకున్నాను.

1. ఎన్.ఎఫ్.టి.ఇ. ఆర్గనైజేషన్ ఎలా వచ్చింది. ఏమేమి చేసింది మీకందరికి తెలుసు. గుర్తింపు యున్న లేకున్నా పనిచేసిందని మీ కందరికి తెలుసు. ఇది ఒకపెద్ద సముద్రము లాంటిది. ఎన్.ఎఫ్.టి.ఇ. నుండి మిగితా యూనియన్లు పుట్టినవి మీకందరికి తెలుసు. కానీ తల్లిలా భావించే యూనియన్‌ను బజారులోనికి లాగడము అవివేకము. ఎన్.ఎఫ్.టి.ఇ. పేరు మీద కాకుండా మీ స్వంత పేరుతో లక్షా తొంబై గ్రూపులు పెట్టుకోండినేను అందులోనికి రాను. అదిమీ ఇష్టము మీ నిర్ణయము మీ ఇష్టానుసారముగా వ్రాసుకోండి ఆర్గనైజేషన్ కోసము త్యాగాలు చేసిన వారిని, చేస్తున్న వారిని గౌరవిస్తాను.ఇది గత చరిత్ర తెలుపుతు ంది. కార్మికుల కోసము త్యాగాలు చేయకుండా కల్లోలాలు సృష్టించే వారిని ఉపేక్షించే ప్రశ్నేలేదు. నేను పోస్టులో యున్నానా లేనా అనేది కాదు ఆర్గనైజేషన్ మనందరి కంటే పెద్దది అని గుర్తించాలి.పదవులు శాశ్వతం కాదు, ఆర్గనైజేషన్ ఎల్లకాలం వుంటుంది, అది తెలుసుకోవాలి. నేను గొప్పనా, నీవు గొప్పనా అనేది కాదు. మనందరి కంటే అర్గనైజేషన్ చాల విశాలమైనది మరియు ఉన్నతమైనది. ఒకవైపు 3వ వేజ్ రివిజిన్ రావడం లేదు, స్టాగ్నేషన్లు పోవుట లేదు, నూతన ప్రమోషన్ పాలసీ రావటం లేదు, కారుణ్య నియామకాలు అటుకుపైకి ఎక్కింది. వీటిని సాధించడానికి అందరినీ ఒక త్రాటిపైకి తెచ్చి అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్‌మీద వత్తిడి తేవడానికి ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నామని చెప్పినా వినక, దానిని సాధించడానికి సలహాలు ఇవ్వక ఎవరి ఇష్టమైన పద్ధతులలో వాట్సాప్‌లలో వ్రాస్తు, కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తూ, పిరికి మందు నూరి పోయుట మంచిది కాదని హెచ్చరిస్తున్నాను. ఇంతైనా నీ పద్ధతులలో మార్పు రాకుంటే యూనియన్ నుండి వెలివేయడానికి నన్ను ప్రేరేపించవద్దని విన్నపము.

2. వర్కింగ్ ఎంప్లాయి లేక రిటైర్డ్ పర్సన్ అత్యవసర పరిస్థితులలో ఇండోర్ ట్రీట్‌మెంట్ గూర్చి హాస్పెటల్‌లో జాయిన్ అయితే విజిటింగ్ రిపోర్టును మినహాయింపు చేసే అధికారము సి.జి.ఎం.లకు ఉంటుందని, కార్పోరేట్ ఆఫీస యు.పి. (వెస్ట్) సర్కిల్‌కు తేది. 27-12-2023 వివరణ ఇచ్చింది. కావున ఈ పద్ధతి అందరికి వర్తిస్తుంది. మరియు పేషెంట్‌కు సంబంధించిన వారు విచారించవలసిన అవసరము లేదు.

Scanned with OKEN Scanner

3. యూనియన్‌లకు ఎన్నికలలో గెలిచిన తర్వాత 3 సం॥ల వరకు ఇప్పుడు గుర్తింపు యున్నది. కానీ 10 వ మెంబర్‌షిప్ జరిగిన తర్వాత గెలిచిన వారికి 4 సం॥లు గుర్తింపుగా వుంటుందని నిర్ణయించినారు. ఈ ఆర్డర్‌ను కార్పోరేట్ ఆఫీస్ తేది. 26-12-2023 న ఇచ్చినది.

4. డిపార్టుమెంట్ ఆఫ్ పెన్షన్, పెన్షనర్స్ వెల్ఫేర్ వారు తేది. 01-01-2024న ఒక ఉత్తర్వును అన్ని డిపార్టుమెంట్లకు ఇచ్చారు. దానిలో ముఖ్యముగా పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు కానీ, మహిళా పెన్షనర్లు కానీ విధి వశాత్తు మరణిస్తే వారి భర్తలకు పెన్షన్ రావాలి, కానీ ఏదైనా కారణాల వలన వారి ఇద్దరి మధ్యన తగవులు వస్తే కోర్టులో కేసులు వేస్తున్నారు. కావున పెన్షన్ సెటిల్ కావటానికి చాలా సమయం పడుతున్నది. పై ఉత్తర్వు ప్రకారం మహిళా ఉద్యోగులు కానీ, పెన్షనర్లు కానీ, తమ పిల్లలను పెన్షన్‌కు నామినేట్ చేసుకోవచ్చును. (ఇది కోర్టు తీర్పు తేలే వరకు వుంటుంది ఆ తరువాత కోర్టు ఏ విధంగా తీర్పు ఇస్తే ఆ విధంగా పెన్షన్ చెల్లిస్తారు). ఇది పెన్షన్ రూల్ 2021 లో పొందుపర్చారు. అంటే ఇబ్బంది లేకుండా వారి పిల్లలకు పెన్షన్ వస్తుంది.

5. తేది. 01-01-2024 నుండి .2% ఐ.డి.ఎ. తగ్గింది. అంటే 215.6 -.2 = 215.4% ఐ.డి.ఎ. తేది. 01-01-2024 నుండి వస్తుంది. దీనిపై డి.పి.ఇ. అర్డర్లు కూడా ఇచ్చినది.

6. హయర్ పెన్షన్ గురించి సుప్రీం కోర్టు తేది.04-11-2022న తీర్పు ఇచ్చింది. జాయింట్ ఆప్షన్ ఇవ్వడానికి మే 31, 2024 వరకు ఇవ్వవచ్చని ఇ.పి.ఎఫ్.ఒ.వారు తెలియజేశారు. ఇది 5వ సారి ఆప్షన్ ఇచ్చే కాలాన్ని పొడిగించారు.

7. కా॥ గుప్తా గారి వర్ధంతిని అన్ని జిల్లాల వారు నిర్వహించారు. వారికి విప్లవాభివందనములు.

8. 2024 క్యాలండర్లను ప్రింట చేసి అన్ని జిల్లాలకు అందజేసినా, కా॥ జి.కె. హనుమంతరావు, కా॥ ప్రసన్న, కా॥ శ్రీనివాస్ గార్లకు కృతజ్ఞతలు.

9. సర్కిల్ కార్యదర్శుల సమావేశములు మార్చి 6,7 తేదీలలో ఢిల్లీలో జరుగును. దానిలో ముఖ్యంగా 3వ వేజ్ రివిజన్ గురించి చర్చలు జరుగును. దానిని సాధించుటకు ఏ విధానము అవలంభించాలో నిర్ణయంతీసుకునే అవకాశమున్నది. ఈమధ్య మన మంత్రి గారు మాట్లాడుతూ జూలై/ఆగస్టు2024 వరకు బి.ఎస్.ఎన్.ఎల్. రెవెన్యూను 20% పైగా పెంచాలని చెప్పారు. కానీ 3వ వేజ్ రివిజన్‌పై స్పష్టత ఇవ్వలేదు. 4 జి. లేకుండా రెవెన్యూ ఎలా వస్తుందో వారికే తెలియాలి. ఈ మధ్య ట్రాయ్ ప్రకటించిన తీరులో బి.ఎస్.ఎన్.ఎల్. మార్కెట్ షేర్ 2.83% గా ఉన్నదని తెలియజేశారు (తేది.31-09-2023 నాటికి). ల్యాండ్‌లైన్ మరియు మొబైల్ కనెక్షన్‌లలో అనుకున్నంత అభివృద్ధి లేదు. చాలా మంది బి.ఎస్.ఎన్.ఎల్.ను విడిచి పెట్టుచున్నారని ట్రాయ్ లెక్కలు చెబుతున్నది. మరి రెవెన్యూ పెరగడం గురించి ఏం చేయాలో మేనేజ్ మెంట్ సరియైన మార్గాలు చూపించాలి. ఒక వైపు స్టాగ్నేషన్‌ల సంఖ్య రోజు రోజుకు పెరుగుచున్నది. ఆ విధానంపై ఎవరు స్పష్టత ఇవ్వడం లేదు. 3వ వేజ్ రివిజన్‌ను సాధించుట ఒకటే మార్గం. కనీసం డి.ఎ.మెర్జర్ చేసినా కొంత ఉపశమనం వస్తుంది, అదికూడా లేదు. ఇట్టి పరిస్థిలలో అన్ని యూనియన్లు/ అసోసియేషన్ల ఐక్యత చలా అవసరం, దాన్ని సాధించుటకు ఎన్.ఎఫ్.టి.ఇ. ముందు వరసలో వున్నది. పరిస్థితులను గ్రహించకుండా ఒంటెద్దు పోకడలతో పనిచేస్తే, లాభం కన్నా నష్టం ఎక్కువగా వుంటుంది. ఇది గుర్తించాలని మనవి. ఒకప్పటి పరిస్థితి వేరు వి.ఆర్.ఓ.స్. తర్వాత పరిస్థితి వేరు. అది మీకందరికీ తెలును. తొందరపడి నిర్ణయాలు తీసుకోవద్దని మిమ్ములందరినీ కోరుచున్నను.

భవదీయుడు

(ఎ. రాజమౌళి)
సర్కిల్ కార్యదర్శి

Scanned with OKEN Scanner